క్లుప్తంగా

నేడు మంత్రి జూపల్లి రాక

తలకొండపల్లి: మండలకేంద్రానికి సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. పార్టీ నాగర్ కర్నూల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయమే లక్ష్యంగా మండలంలోని చుక్కాపూర్, ఖానాపూర్, గట్టుఇప్పలపల్లి, వెల్జాల్, తలకొండపల్లి, పడకల్, చంద్రధన తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి మంత్రి జూపల్లితో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి హాజరవుతారన్నారు. మండలపరిధిలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కళాకారులకు ఆర్థిక సాయం

తలకొండపల్లి: కళాకారులకు మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్ రూ.పది వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల పరిధిలోని వెల్జాల్‌లో ఇటీవల శ్రీచెన్న కేశవ స్టేజీ నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసుయాదవ్ వెల్జాల్‌లో ఆదివారం కళాకారులను కలిశారు. వారిని శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన్ను కళాకారులు సన్మానించారు. వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం చేసినట్లు శ్రీనివాసుయాదవ్ తెలిపారు. కార్యక్రమంలో విష్ణు, సుల్తాన్, సతీష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇస్రాయిపల్లిలోనూ..

మండల పరిధిలోని ఇస్రాయిపల్లికి చెందిన ఆయిల పెంటయ్యగౌడ్ (59) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు. శ్రీనివాసుయాదవ్ రూ. 3వేలు, ప్రభాకర్‌రెడ్డి రూ. 3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

మంచాల: మండల పరిధిలోని చిత్తాపూర్‌లో చేపలు మృత్యువాత పడి నష్టపోయిన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మత్స్యకారుల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం చిత్తాపూర్‌లో కాముని చెరువును సందర్శించారు. అనంతరం మత్స్యకారులతో కలిసి ఆయన మాట్లాడారు. ఒక్కసారిగా లక్షలాది రూపాయలు విలువ చేసే చేపలు మృత్యువాత పడ్డాయన్నారు. దీంతో బాధితులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు రూ.పది లక్షలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేష్, పాండు, చంద్రయ్య, కృష్ణ, శంకర్, వినోద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

దోస్త్ మేరా దోస్త్..


ఘనంగా కొంగరకలాన్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనానికి హాజరైన కొంగరకలాన్ పూర్వ విద్యార్థులు

ఇబ్రహీంపట్నంరూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ జెడ్పీహెచ్ఎస్ కొంగరకలాన్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. కల్వకోలు లక్ష్మీదేవమ్మ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి 1998–99 బ్యాచ్ విద్యార్థులు వచ్చారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థి దశలో వారు చేసిన పనులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. 25 ఏళ్ల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోదాసు విద్యాసాగర్, కాకి బాల్‌రాజ్, జీ దర్శన్, సీహెచ్ మహేందర్, ఎస్.రాజేంద్రప్రసాద్, బీ సతీష్, సీహెచ్ ప్రసన్న, ఇందిర, మంజుల, మహేందర్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



మంచాల: ఆరుట్ల.. ప్రభుత్వం వైద్యశాల సమీపంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద గ్రామానికి చెందిన మంకు గణేష్, జగదీష్‌లు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎండలో బాటసారులు, ప్రజల కోసం అందుబాటులోకి తెచ్చామని వారు అన్నారు. మండుటెండలు తగ్గే వరకు చలివేంద్రాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకుడు కంభాల పల్లి భాస్కర్ పాల్గొన్నారు.

హాల్ టికెట్స్ పరిశీలిస్తున్న అధికారి



పరీక్ష సమయం కావడంతో పరుగు తీస్తున్న విద్యార్థిని



నీట్‌గా ముగిసింది

నీట్–2024 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని ఫార్చున్ బటర్ ఫ్లై సీనియర్ సెకండరీ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షకు 1,008 మంది విద్యార్థులకు గాను 972 మంది హాజరయ్యారు. మిగతా 36 మంది గైర్హాజరయ్యారని పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ ఎం.రంగారావు, అబ్జర్వర్‌లు అజయ్‌కుమార్, రఘువీర్‌గుప్తా, సంగీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ నాంపల్లి తెలిపారు. పరీక్షా కేంద్రం వద్దకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు రావడంతో సందడిగా మారింది. కాగా, పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. – కడ్తాల్



నంబర్లను చూసుకుంటున్న విద్యార్థినులు

కాంగ్రెస్‌తోనే కష్టాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మితే కరువుతోపాటు ప్రజలకు కష్టాలు దాపరించాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మద్దతుగా ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు, తులేకలాన్‌ల్లో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకట ప్రతాప్‌రెడ్డితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో 10 ఏళ్లు సుభిక్షంగా బతికిన ప్రజలు.. ఇవాళ కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలు పడుతున్నారని మండిపడ్డారు. కరోనా సమయంలో కూడా రైతుల నుంచి వడ్లను కొన్నారని, ప్రతి సంక్షేమ పథకాన్ని కొనసాగించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. ఇప్పుడు పంటలు ఎండిపోయి అల్లాడుతున్న రైతులను ఆదుకోవడానికి పాలకులకు మనసురావడం లేదన్నారు. పండిన కొద్దిపాటి పంటలను కొనే పరిస్థితి లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను నేటికీ కూడా అమలు చేయలేదన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య జటిలమవుతుందని మహిళలతో కలిసి నీటి పోరాటం చేస్తామన్నారు. కాగా



ఎల్మినేడులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, పీఏసీఎస్ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ నాగమణి, మాజీ సర్పంచ్‌లు యాదగిరి, బీరప్ప, అధ్యక్షుడు నర్సింహా, యాదగిరి, రాజిరెడ్డి, సత్యం, రమేష్ పాల్గొన్నారు.

భువనగిరిలో ఎగరేది బీఆర్ఎస్ జెండానే

తుర్కయంజాల్ : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి మల్లేష్‌ను గెలిపించాలని మాజీ సర్పంచ్ చెవుల దశరథ కోరారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని పలు కాలనీల్లో పార్టీ నాయకులతో ఆయన కలిసి ప్రచారం నిర్వహించారు. తెలంగాణలోని అనేక సమస్యలను లోక్‌సభలో ప్రస్తావించాలంటే తప్పకుండా బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే సాధ్యం అవుతుందని అన్నారు. నాయకులు జొన్నాడ సుదర్శన్ రెడ్డి, దాసు గౌడ్, బొడ్డు శ్రీను, చెవుల నరేందర్, బాబయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి



ఆమనగల్లు : చింతలపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కుమార్

- ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కుమార్
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తరఫున ప్రచారం

ఆమనగల్లు: బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కుమార్ కోరారు. మండలంలోని చింతలపల్లిలో ఆదివారం ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, కొప్పు కుమార్, నరేందర్, సురేశ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్: బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎక్వాయిపల్లిలో ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరించి ఓటు వేయాలన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలో..

కడ్తాల్ మండల కేంద్రంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్ ఆధ్వర్యంలోనూ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, మాజీ సర్పంచ్ లోకేశ్, వీరయ్య, బీచ్యా, మధు, భీమ్లా, భిక్షపతి, శ్రీను వెంకటేశ్, నర్సింహ ఉన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి



కడ్తాల్: లోక్‌సభ ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్ : మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర నిధులు రావాలంటే ప్రజలంతా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని ఏవీనగర్‌లో పలు కాలనీలకు చెందిన ప్రజలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. భువనగిరి లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే, కేంద్రం నుంచి మున్సిపాలిటీలకు రావాల్సిన నిధులను రాబట్టే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూశానన్నారు. వీటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, కాంగ్రెస్ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ, కౌన్సిలర్లు పుల్లగుర్రం కీర్తన, గుండా భాగ్యమ్మ, మేతరి అనురాధ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాతోనే ప్రజాపాలన సాధ్యం

మాడ్గుల: కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన సాధ్యమని మాడ్గుల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గుడితండా, అందుగులల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాగర్ కర్నూల్ అభ్యర్థి మల్లు రవిని గెలిపిస్తే ఆరు గ్యారంటీలను అమలుకు నిరంతరం ప్రజల మధ్యే ఉంటారన్నారు. నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకు వస్తారన్నారు. పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలాయన్నారు. ప్రజలను నట్టేట ముంచాయని విమర్శించారు. నిరుద్యోగులతో పాటు, అన్ని వర్గాలను విస్మరించాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని అండగా ఉండాలని కోరారు. మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్స్ జగన్ గౌడ్, శేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనురాధ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దళపతి గౌడ్, నాయకులు వెంకటయ్య, రమేష్, శివ, బషీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు: కాంగ్రెస్ నాగర్ కర్నూల్ లోక్‌సభ అభ్యర్థి డా.మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వస్పుల జంగయ్య కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయణపల్లి తండాలో ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పారు. మల్లు రవి విజయం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనునాయక్, రమేశ్‌నాయక్, గోపాల్, రవి, హర్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

కడ్తాల్: అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా ఆదివారం మండల పరిధిలోని గోవిందాయిపల్లి, గోవిందాయిపల్లి తండా, వాసుదేవ్‌పూర్‌లలో పార్టీ మండలాధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందన్నారు. మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని, ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బీక్యానాయక్, యాట నర్సింహ, బీచ్యానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, నరేందర్‌నాయక్, చేగూరి వెంకటేశ్, శేఖర్‌గౌడ్, హన్మానాయక్, శివాజీ, డాక్టర్ శ్రీను , రాములు నాయక్, రాజుగౌడ్, జవహర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: సామాజిక న్యాయం, సమానత్వం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనను చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని టీసీఆర్ ఫంక్షన్‌హాలులో ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే కసిరెడ్డి అధ్యక్షత వహించారు. కాగా పార్లమెంటు ఎన్నికల ఇన్‌చార్జి ఇందిరాశోభన్, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు అయిల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. పోలింగ్‌బూత్‌ల వారీగా అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ బలోపేతంపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే సమక్షంలో ఆమనగల్లుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు తల్లోజు రామకృష్ణ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో విభజన రాజకీయాలు సాగిస్తూ ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతుందని మండిపడ్డారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, విజయ్ కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్‌రెడ్డి, జగన్, మోతీలాల్, శ్రీకాంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, బిచ్చానాయక్, జిల్లా నాయకులు గుర్రం కేశవులు, జంగయ్య, నాయకులు కృష్ణ, కృష్ణనాయక్, హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్, లక్ష్మయ్య, రాములు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన తల్లోజు రామకృష్ణకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



నర్సింహారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్న పలు పార్టీల కార్యకర్తలు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి

మంచాల: గ్రామాల్లో బీజేపీకి ఓటింగ్ శాతం పెరగాలంటే ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆరుట్లలో నిర్వహించిన బీజేపీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గత ప్రభుత్వాలను తలదన్నేలా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. నేడు దేశం అంటేనే ప్రపంచ దేశాలకు ఓ ప్రత్యేక గౌరవం లభించేలా ప్రధాని మోదీ కృషి చేశారన్నారు. అగ్రదేశాలకు దీటుగా మన దేశం ముందుకు పోతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక నిధులు ఇస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకొచ్చిందని వెల్లడించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశం, రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తాయని స్పష్టం చేశారు. ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కష్ట పడాలని సూచించారు.

పార్టీలో చేరికలు

ఆరుట్లలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీల నుంచి పలువురు బీజేపీలో చేరారు. వారిలో గోగిరెడ్డి యాదగిరి రెడ్డి, మారగోని సత్యనారాయణ గౌడ్, వెదెరె నర్సింహరెడ్డి , మంద కృష్ణారెడ్డి, గుడ్డి మల్ల వెంకటేశ్, పాండు, గోగిరెడ్డి సత్తిరెడ్డి, బద్దు వెంకటేశ్, రాంచంద్రారెడ్డి ఉన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దన్నె భాషయ్య, మండల నాయకులు బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సత్తిరెడ్డి, మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భరత్ ప్రజల మనిషి



తలకొండపల్లిలో భరత్ ప్రసాద్‌కు మద్దతుగా అనిల్ ప్రచారం

తలకొండపల్లి: బీజేపీ నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ప్రజల మనిషి అని బీజేవైఎం కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ అనిల్ అన్నారు. భరత్‌కు మద్దతుగా అనిల్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి మండల కేంద్రంలో నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత్ ప్రసాద్‌ను ఎంపీగా గెలిపిస్తే కేంద్రం నుంచి అధిక నిధులు తీసుకు వచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాడని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకు వస్తాడన్నారు. నిరంతరం ప్రజల మధ్యే ఉండి ప్రజల బాగోగులను పట్టించుకునే మంచి మనిషి భరత్ అని కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులకు అందకుండా కుట్ర చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో మధు, శేఖర్, సురేష, గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేవైఎం యువ సమ్మేళనం

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కల్వకుర్తిలో బీజేవైఎం ఆధ్వర్యంలో యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ అనిల్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు మద్దతుగా యువ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

మోదీతోనే ఎస్సీ రిజర్వేషన్, వర్గీకరణ

బీజేవైఎం లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శ్రీశైలం

యాచారం: నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని అయిన వెంటనే ఎస్సీ రిజర్వేషన్, వర్గీకరణ సాధ్యమవుతుందని బీజేవైఎం లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పగుడాల శ్రీశైలం అన్నారు. మండల పరిధిలోని తక్కళ్లపల్లిలో ఆదివారం బీజేపీ, బీజేవైఎం, ఎమ్మార్పీఎస్ శ్రేణులతో కలిసి ఆయన గ్రామంలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాదిగ ఉపకులాలు మొత్తం బీజేపీని గెలిపించాలని కోరారు. భువనగిరి కోటపై బూర నర్సయ్యగౌడ్‌గెలుపు కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదల బతుకులు మారుతాయన్నారు. దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాచారం మండల ప్రచార కమిటీ కన్వీనర్ సిద్దాపురం శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నందివనపర్తిలోనూ ప్రచారం

మండల పరిధిలోని నందివనపర్తిలో ఆదివారం బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలు కాలనీల్లో ప్రధాని మోదీ మంజూరు చేసిన నిధులపై కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నారేడ్ల వెంకట్‌రెడ్డి, గోగికార్ రమేష్, నాయిని బుచ్చిరెడ్డి, విజయకుమార్, రాచర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



తక్కళ్లపల్లిలో ఎమ్మార్పీఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న శ్రీశైలం

ఉద్యోగికి విరమణ తప్పనిసరి



ధర్మయ్యను సన్మానించిన కవాడిగూడ సిబ్బంది

ఎంప్లాయిస్ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు

కవాడిగూడ: ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి ఎంప్లాయిస్ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు బి యాదగిరి అన్నారు. జీహెచ్ఎంసీలో డ్రైవర్‌గా పని చేసిన దిల్‌సుఖ్‌నగర్ నివాసి భూక్య ధర్మయ్య ఏప్రిల్ 30న ఉద్యోగ విరమణ చేయగా సిబ్బంది ఆదివారం వీడ్కోలు సమావేశాన్ని కవాడిగూడ వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 36 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకొని తోటి సిబ్బందికి ధర్మయ్య ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సిబ్బంది రవి, పోచయ్య, సాగర్, నర్సింగ్ రావు, సదానందం, ఎ.యాదగిరి, కుటుంబ సభ్యులు నిర్మల, భూక్య జ్యోతి, ధరావత్ లింగయ్య, సాయికుమార్, సునీత తదితరులు పాల్గొన్నారు.